MOVIE TIME

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

02.10.2024
బుధవారం | మెదక్
www.prajaswaramdaily.com



# వింటేజ్ లుక్‌లో మెగా హీరో వరుణ్ తేజ్..



మెగా హీరో వరుణ్ తేజ్ వరుస సినిమాలు చేస్తున్నా సరైన హిట్ సొంతం చేసుకోలేకపోతున్నారు. ఈ మెగా హీరో నటించిన మూడు నాలుగు సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోరమైన డిజాస్టర్స్‌గా నిలిచాయి. దీంతో మార్కెట్ పూర్తిగా పడిపోయింది. ఇలాంటి టైంలో వరుణ్ తేజ్ 'మాట్కా' అనే మూవీ చేస్తున్నాడు. ఇప్పుడు దీని రిలీజ్ డేట్ ఖరారు చేశారు. 'పలాస' మూవీ ఫేమ్ కరుణ కుమార్ డైరెక్ట్ చేస్తున్న 'మాట్కా' చిత్రాన్ని.. నిజ జీవిత సంఘటనల ఆధారంగా తీస్తున్నారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 14న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. కొన్నాళ్ల క్రితం బడ్జెట్ సమస్యల వల్ల ఈ సినిమా ఆగిపోయిందనే రూమర్స్ వచ్చాయి. కానీ, శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇంతలోనే సర్‌ప్రైజ్ అన్నట్లు రిలీజ్ డేట్‌తో వచ్చేశారు. దీనితో పాటే సూర్య 'కంగువ' రిలీజ్ కానుంది. మరి వరుణ్ తేజ్ హిట్ కొట్టి కమ్ బ్యాక్ ఇస్తాడా లేదా అనేది చూడాలి?

# మాల్దీవుస్‌లో పరిణీతి మ్యారేజ్ డే..

బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రా గతేడాది వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దాను ప్రేమ వివాహం చేసుకుంది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరిగింది. కొన్నేళ్ల పాటు డేటింగ్ ఉన్న వీరిద్దరు చివరికీ ఏడడుగులు వేశారు. ఇటీవల తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు ఈ జంట. ఈ సందర్భంగా పరిణితీ ఇన్‌స్టాలో ఎమోషనల్ పోస్ట్ చేసింది. తన భర్త రాఘవ్‌తో కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీరిద్దరూ మాల్దీవుస్‌లో తమ మొదటి పెళ్లి రోజును సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.





# రామ్ చరణ్ డ్యాన్స్‌కు సామ్ ఫిదా..

రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న లెటెస్ట్ మూవీ 'గేమ్ ఛేంజర్'. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'రా మచ్చా మచ్చా' అంటూ సాగే పాట యూట్యూబ్‌ను షేక్ చేస్తోంది. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ తన డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. అయితే, ఈ సాంగ్ చూసిన హీరోయిన్ సమంత.. చెర్రీ డ్యాన్స్‌కు ఫిదా అయిపోయింది. ఈ సాంగ్ వీడియోను రామ్ చరణ్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఇది చూసిన సామ్ నిన్నెవరూ మ్యాచ్ చేయలేరంటూ.. అన్‌మ్యాచబుల్ అంటూ కామెంట్ చేసింది. అంతే కాకుండా ఇదే పోస్ట్‌కు రామ్ చరణ్ వైఫ్ ఉపాసన కూడా రిప్లై ఇచ్చింది. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్‌తో హై ఓల్టేజ్ పుట్టించారని కామెంట్ చేసింది. ప్రస్తుతం వీరిద్దరు చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, శంకర్ డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పాటలకు ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా డిసెంబర్‌లో క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రానుంది.

జూనియర్ ఎన్టీఆర్ 'దేవర'తో భారీ హిట్ సొంతం చేసుకున్నాడు. కాగా, ప్రశాంత్ నీల్ డైరెక్షన్ ఎన్టీఆర్ ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభంకానుంది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి క్రేజీ అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, ఈ సినిమాలో హీరోయిన్‌గా కన్నడ బ్యూటీ, 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ రుక్మిణి వసంత్‌ను హీరోయిన్‌గా అనుకుంటున్నారని టాక్ నడుస్తోంది. 2019 నుంచి ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తోంది రుక్మిణి. ప్రస్తుతం తమిళంలో ఒకటి, కన్నడలో రెండు చిత్రాలు చేస్తోంది. ఇప్పుడు తారక్ సరసన అనేసరికి ఈమె ఫ్యాన్స్ ఎగ్జైట్ అయిపోతున్నారు. నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ఉంటుంది. డిసెంబర్ నుంచి తారక్ సెట్స్‌లోకి వస్తాడని సమాచారం.



# ఎన్టీఆర్ సరసన రుక్మిణి వసంత్!

# ఓటీటీలోకి విజయ్ 'ది గోట్'

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన సినిమా ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ (ది గోట్). ఓటీటీ విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు తాజాగా గుడ్‌న్యూస్ వచ్చింది. వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో ఈ మూవీ సెప్టెంబర్ 5న రిలీజ్ అయింది. భారీ అంచనాలతో విడుదలై ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ వచ్చినా సుమారు రూ.400 కోట్లకు పైగానే కలెక్షన్లు రాబట్టింది. ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ (ది గోట్) సినిమా ఓటీటీలో విడుదల కానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 3 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుందని ఒక పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులో ఉండనుంది. ఈ చిత్రంలో విజయ్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తే.. త్రిష ఒక స్పెషల్ సాంగ్‌లో మెరిసింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999